సాక్షి
అనంతపురం
సోమవారం. 29. ఏప్రిల్. 2024



జగన్ సభలో యువకుడి ఉత్సాహం



తాడిపత్రి వైఎస్సార్ సర్కిల్‌లో నిర్వహించిన సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం.(ఇన్‌సెట్) అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

తాడిపత్రిలో జనకెరటం

- సీఎం వైఎస్ జగన్ సభకు పోటెత్తిన జనం
- మండుటెండలోనూ ఆత్మీయ జల్లు
- ఉప్పొంగిన అభిమాన తరంగం
- తరలివచ్చిన మహిళాలోకం
- మార్మోగిన జగన్నినాదం

తాడిపత్రి/తాడిపత్రి అర్బన్: పైన భానుడి భగభగ.. కింద రోడ్డు సెగ.. సుమారు 44 డిగ్రీల ఉష్ణోగ్రత.. అయినా లెక్క చేయలేదు. అభిమాన నేతను చూసిన ఆనందంలో మండే ఎండ సైతం చిన్నబోయింది. అభిమాన తరంగం ముందు ఆత్మీయ జల్లులా మారింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా ఆదివారం తాడిపత్రి జనసంద్రమైంది. రహదారులు కిటకిటలాడాయి. వీధులు జన ప్రవాహాన్ని తలపించాయి. ఉదయం ఏడు గంటలకే వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. జననేత రాక కోసం వేయి కళ్లతో ఎదురు చూశారు. ఆయన రాగానే జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. రోడ్లన్నీ కిక్కిరిసిపోవడంతో అభిమాన నేతను చూసేందుకు చాలామంది మిద్దెలు, మేడలెక్కారు. స్థానిక వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసి వేసి.. సభా ప్రాంగణానికి తరలివచ్చారు.

అడుగడుగునా నీరాజనం..

గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి విమానంలో బయలుదేరి ఆదివారం ఉదయం 9.45 గంటలకు కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్న సీఎం జగన్.. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 11.15 గంటలకు తాడిపత్రిలోని హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి సభా స్థలి అయిన వైఎస్సార్ సర్కిల్‌కు రోడ్డుమార్గాన బయలుదేరిన సీఎంకు అడుగడుగునా నీరా'జనం' పలికారు. పుట్లూరు రోడ్డులో మహిళలు బారులు తీరి ఆత్మీయ సోదరుడికి హారతులు పట్టారు. కొందరు గుమ్మడికాయలతో దిష్టి తీశారు. అభిమాన నేతను చూసేందుకు మార్గమధ్యంలో ఏర్పాటు చేసిన బారికేడ్లను సైతం తోసుకుంటూ వచ్చారు. వారిని నిలువరించేందుకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. హెలిప్యాడ్ నుంచి 1.5 కి.మీ. దూరంలోని సభా స్థలికి చేరుకునేందుకు 45 నిమిషాలు పట్టింది.

మేమంతా సిద్ధం..

సీఎం వైఎస్ జగన్ స్థానిక వైఎస్సార్ సర్కిల్‌కు చేరుకోగానే జగన్నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగి పోయింది. సీఎం ప్రసంగిస్తున్నంత సేపు నాయకులు, అభిమానులు ఉత్సాహంగా కనిపించారు. ప్రసంగం మధ్యలో సీఎం పిలుపు మేరకు ఆయనతో గొంతు కలిపి సంఘీభావం ప్రకటించారు. దాదాపు 45 నిమిషాలు సాగిన సీఎం ప్రసంగాన్ని ఓపిగ్గా విన్నారు. చంద్రబాబు కుయుక్తులు చిత్తు చేసేందుకు, ఎల్లో మీడియా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు 'మేము సైతం సిద్ధం' అంటూ నినదించారు.

తాడిపత్రిలో వ్యవసాయ కళాశాల

తాము తిరిగి అధికారంలోకి రాగానే తాడిపత్రి నియోజకవర్గంలో ప్రభుత్వ వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేస్తామని సీఎం వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. తాడిపత్రి నియోజకవర్గానికి ఆయన వరాల జల్లు కురిపించారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.60 కోట్లు కేటాయిస్తామన్నారు. యాడికి కాలువ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కోరగా.. సానుకూలంగా స్పందించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే పెద్దారెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లగా.. వాటన్నింటినీ అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తామని భరోసా ఇవ్వడంతో ప్రజలు హర్షధ్వానాలు చేశారు.



ఆదరించండి: ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డిని ప్రజలకు పరిచయం చేస్తున్న, ముఖ్యమంత్రి వైఎస్ జగన్, చిత్రంలో ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అనంత తదితరులు



అభిమానం తోడుగా: సీఎం ప్రయాణిస్తున్న బస్సును అనుసరిస్తున్న ప్రజలు



'ఫ్యాన్స్' జోరు: సీఎం ప్రసంగిస్తున్న సమయంలో యువత ఉత్సాహం



మీరే బలం: రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం జగన్

జేసీ కుటుంబం ఆటలిక సాగవ్

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



తాడిపత్రి నియోజకవర్గంలో జేసీ కుటుంబం ఆటలిక సాగవని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్పష్టం చేశారు. వైఎస్సార్ సర్కిల్‌లో ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. గత 35 ఏళ్లుగా జేసీ సోదరులు అనేక అరాచకాలకు పాల్పడ్డారన్నారు. తమ స్వార్థం కోసం పచ్చని పల్లెల్లో వర్గకక్షలకు ఆజ్యం పోశారన్నారు. గతంలో వారు పోలీసుస్టేషన్‌కు 24 గంటల పాటు తాళాలు వేసిన సందర్భాన్ని గుర్తు చేశారు. చందాల పేరుతో రౌడీ మామూళ్లు వసూలు చేశారని ధ్వజమెత్తారు. తాడిపత్రిని మట్కాకు కేరాఫ్‌గా మార్చారని దుయ్యబట్టారు. తాము వచ్చాక ఆ నీచ సంస్కృతికి చరమగీతం పాడామన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాకనే నియోజకవర్గంలో శాంతి కుసుమాలు విరిశాయన్నారు. జేసీ సోదరులు ప్రజాప్రతినిధులుగా ఉన్నప్పుడు పట్టణంలో ఎక్కడ చూసినా పోలీసు పికెటింగ్‌లు ఏర్పాటు చేసేవారని, ప్రస్తుతం ఎక్కడా పికెటింగ్‌లు లేవని గుర్తుచేశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చాగల్లు, పెండేకల్లు, ముచ్చుకోట రిజర్వాయర్లను నీటితో నింపామన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికీ కొళాయి సౌకర్యం కల్పించామన్నారు. చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలే గుర్తించాలన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా ఇప్పటి వరకూ అమలు చేయలేదన్నారు. తనకు మరోసారి ఎమ్మెల్యేగా అవకాశమిస్తే, నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానన్నారు.

నీకు సిగ్గుందా దివాకర్?

తాడిపత్రి టీడీపీ అభ్యర్థి జేసీ అస్మిత్‌ను ఆశీర్వదించాలని జేసీ దివాకర్‌రెడ్డి కోరుతుండడం సిగ్గు చేటన్నారు. అభివృద్ధిని ఎవరు అడ్డుకున్నారో మీ చిన్నాన్నను అడిగితే తెలుస్తుందని జేసీ పవన్‌కు పరోక్షంగా చురకలంటించారు. శాంతిభద్రతలు కాపాడటమే తన ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. జేసీ అస్మిత్‌రెడ్డికి ఓటు వేస్తే దోపిడీలు, దౌర్జన్యాలు ప్రారంభమవుతాయని హెచ్చరించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన బుల్లే శివబాల



సీఎం సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న శివబాల, లింగ ప్రసాద్, లోకనాథ్, నాగరాజారెడ్డి

అనంతపురం ఎడ్యుకేషన్: టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, కురుబ సాధికారత కమిటీ రాష్ట్ర కన్వీనర్, మంత్రాలయ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కురుబ బుల్లే శివబాల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం తాడిపత్రిలో జరిగిన బహిరంగ సభలో ప్రచారరథంపై శివబాలకు ముఖ్యమంత్రి పార్టీ కండువా కప్పారు. అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శివబాలతో పాటు కురుబ సంఘం యూత్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లే లింగప్రసాద్, మాజీ కార్పొరేటర్ గవ్వల లోకనాథ్, కురుబ యూత్ నాయకులు బుల్లే గోపి అరుణ్ వైఎస్సార్‌సీపీలో చేరారు. శివబాల అనంతపురంలో కార్పొరేటర్‌గా, కోఆప్షన్ సభ్యురాలిగా కూడా పని చేశారు. శివబాల మాట్లాడుతూ చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటాడన్నారు.

- శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే టీడీ నాగరాజారెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జగన్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

దగాకోరు చంద్రబాబును నమ్మొద్దు



2014లో మోసపూరిత హామీలు ఇచ్చి ఒక్కటీ నెరవేర్చని దగాకోరు చంద్రబాబు అని ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ మండిపడ్డారు. నేడు మళ్లీ అలివిగాని హామీలతో వస్తున్న బాబును నమ్మి మోసపోరాదని ప్రజలకు సూచించారు. జగనన్నతోనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. అందరి బాగు కోరే వైఎస్ జగన్‌ను మరోసారి సీఎం చేసుకోవాలని కోరారు. జేసీ సోదరుల అరాచకాలను అడ్డుకుని ప్రజలకు అండగా నిలబడిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని కోరారు.

నేడే అభ్యర్థుల తుది జాబితా

అనంతపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ గడువు సోమవారంతో ముగియనుంది. ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థుల తుది జాబితాను సాయంత్రం రిటర్నింగ్ అధికారులు ప్రకటిస్తారు. అనంతరం అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయిస్తారు. పార్టీల అభ్యర్థులకు రిజర్వుడు గుర్తులే ఉంటాయి. వారు ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని చేపడుతున్నారు. స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన తరువాత ప్రచారం చేపట్టనున్నారు.

157 మంది అభ్యర్థుల నామినేషన్లు..

అనంతపురం పార్లమెంట్ స్థానానికి, జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల స్థానాలకు 157 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయి. పార్లమెంట్ స్థానానికి పార్టీల అభ్యర్థులు 13 మంది, స్వతంత్ర అభ్యర్థులు 8 మంది మొత్తం 21 మంది అభ్యర్థులు ఉన్నారు. ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు 62 మంది పార్టీల అభ్యర్థులు, 74 మంది స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 136 మంది ఉన్నారు.

ఎన్నికల్లో కీలకంగా పనిచేయాలి

- పరిశీలకులు మనీష్ సింగ్, అజయ్‌నాథ్ ఝ

అనంతపురం అర్బన్: "సార్వత్రిక ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి" అని ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్ సింగ్, అజయ్‌నాథ్ ఝ, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల క్రమంలో ఆదివారం జేఎన్‌టీయూ ఆడిటోరియంలో సూక్ష్మ పరిశీలకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర, విధులు, అనుసరించాల్సిన విధానాలు తదితర అంశాలపై ఈ సందర్భంగా పరిశీలకులు మనీష్‌సింగ్, అజయ్ నాథ్ ఝ వివరించారు. ఎన్నికల అంశాలపై పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల లోపల ఏం చేయాలి అనే అంశంపై స్పష్టతతో ఉండాలన్నారు. నివేదికలను త్వరితగతిన అందించాలన్నారు. మాక్ పోల్‌ను పర్యవేక్షించాలన్నారు. క్లిష్టమైన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సజావుగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకులకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. పోలింగ్ కేంద్రాల అధికారులు, సెక్టోరియల్ అధికారులు, తహసీల్దార్లు, రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే సెక్టోరియల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో నగర పాలక కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డీఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, నోడల్ అధికారులు రఘునాథ్‌రెడ్డి, నాగరాజు, బసవరాజు, సూక్ష్మపరిశీలకులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

"ఎన్నికల్లో అందరూ భాగస్వాములవ్వాలి. ప్రతి పౌరుడు ఓటుహక్కును తప్పకుండా వినియోగించుకోవాలి" అని ప్రజలకు ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్ సింగ్, అజయ్ నాథ్ ఝ, రవికుమార్ సూచించారు. ఆదివారం కలెక్టరేట్‌కు వచ్చిన వారు స్వీప్ కార్యకలాపాల్లో భాగంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 'ఐ ఓట్ ఫర్ షూర్' బోర్డుపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దృఢమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించుకునేందుకు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. అనంతరం ఎన్నికల మస్కట్‌ను తిలకించారు. అంతకు ముందు కలెక్టరేట్‌లోని ఎక్స్‌పెండేచర్ మానిటరింగ్ సెల్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ విభాగాన్ని సందర్శించి రిజిస్టర్లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ వి.వినోద్‌కుమార్, జెడ్పీ సీఈఓ వైభోమ్ నిదియాదేవి, కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డీఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

క్లుప్తంగా

జిల్లాకు విచ్చేసిన ఎన్నికల పరిశీలకుడు



మనీష్ సింగ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం అర్బన్: అనంతపురం, గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్‌సింగ్ ఆదివారం ఉదయం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విడిది చేసిన ఆయనను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చు

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ జిల్లాకు ప్రత్యేకంగా ఎన్నికల సాధారణ, పోలీసు పరిశీలకులను నియమించింది. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు వీరు ప్రజలు, నాయకులకు అందుబాటులో ఉంటారు. అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం, రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు సి.అజయ్‌నాథ్ ఝూ అనంతపురంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో అందుబాటులో ఉంటారు. నిర్ధేశించిన సమయంలో నేరుగా కలిసి లేదా 8919756419 నెంబర్‌కు ఫోన్ చేసి ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఫిర్యాదు తెలపవచ్చు. అలాగే అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోలీసు పరిశీలకులు రవికుమార్ సైతం అనంతపురంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో అందుబాటులో ఉంటారు. నిర్ధేశించిన సమయంలో నేరుగా లేదా 8247810416 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

కట్టుదిట్టంగా 'ఏపీ సెట్'



ఎస్కేయూలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న వీసీ డాక్టర్ కె.హుస్సేన్‌రెడ్డి

అనంతపురం: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్ (ఏపీ సెట్) – 2024ను ఆదివారం కట్టుదిట్టంగా నిర్వహించారు. మొత్తం 3,048 మంది అభ్యర్థులకు గాను 2,542 మంది హాజరయ్యారు. కాగా, పలు కేంద్రాలను ఎస్కేయూ వీసీ డాక్టర్ కె.హుస్సేన్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎంవీ లక్ష్మయ్య, సెట్ రీజనల్ కో–ఆర్డినేటర్ ప్రొఫెసర్ పి.వెంకట రమణ, తదితరులు ఉన్నారు.



నీరాక కోసం: హెలిప్యాడ్ వద్ద జన తరంగం



జై జగన్: వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న వృద్ధురాలు

ప్రభంజనం

ఎటుచూసినా జనం.. ఎవరినోట విన్నా జగన్నినాదం.. భగభగ మండే సూర్యుడే చిన్నబోయేలా తరలివచ్చిన అభిమాన సంద్రం. ఎన్నికల ప్రచారానికి ఆదివారం సీఎం జగన్ తాడిపత్రికి రాగా అభిమాన కెరటం ఉప్పొంగింది. యువకులు, మహిళలు, వృద్ధులు, చిన్నారులు.... ఒకరేమిటి అందరూ ఏకమై రోడ్డుపైకి రాగా పట్టణం జనసాగరాన్ని తలపించింది. కరచాలనం కోసం ఒకరు... కనిపిస్తే చాలని మరొకరు.. జననేతను సెల్‌ఫోన్‌లో బంధించాలని ఇంకొకరు పోటీపడ్డారు. జగన్ అభివాదం చేయగానే మురిసిపోయారు. నీ వెంటే మేమంతా అంటూ మద్దతు పలికారు. ప్రతిపక్షాల గుండెల్లో వణుకుపుట్టేలా 'మేమంతా సిద్ధం' అంటూ గర్జించారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం



అభివాదం చేస్తున్న వైఎస్ జగన్. చిత్రంలో ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, అనంత, ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ



అభిమానం మిన్న: మిద్దెలపై నుంచి జగన్‌ను అబ్బురంగా చూస్తున్న అభిమానులు



జగన్ రోడ్ షో మార్గంలో : మండే ఎండలోనే వేచి చూస్తున్న జనం



అదిగదిగో జగనన్న..: సీఎం జగన్‌ను చూసిన ఉత్సాహం



ఉప్పొంగిన ఆత్మీయత: జగన్‌ను చూసేందుకు మండుటెండలో ఆత్రుతగా ఎదురు చూస్తున్న జనం



వెయ్యేళ్లు వర్ధిల్లు: తాడిపత్రి మనవడికి అపూర్వ ఆదరణ



ఆత్మీయ స్వాగతం: సీఎం జగన్‌కు బొకే ఇచ్చి స్వాగతం పలుకుతున్న మంత్రి పెద్దిరెడ్డి



మైనార్టీలంతా మీ వైపే: సీఎం వైఎస్ జగన్‌తో మాట్లాడుతున్న రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహమ్మద్



చిన్నబోయిన సూరీడు: మండుటెండలో జగన్ కోసం నిరీక్షిస్తున్న మహిళలు

బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్ద పీట

- ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య



మాట్లాడుతున్న తలారి రంగయ్య (చిత్రంలో) ఉమ

శెట్టూరు: రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తూ మేనిఫెస్టోను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు. ఆదివారం శెట్టూరు మండలం ములకలేడులో ఎన్నికల ప్రచారం చేపట్టిన ఆయన అనంతరం ఉమామహేశ్వర నాయుడుతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. జగనన్న ఇవ్వగలిగిందే చెప్తారని, మాట ఇచ్చాడంటే చేసి తీరుతారని అన్నారు. ప్రజలకు మంచి చేసేలా రూపొందించిన మేనిఫెస్టోను పవిత్ర గ్రంథాలుగా సీఎం వైఎస్ జగన్ పరిగణించి, పథకాల అమలును పారదర్శకంగా చేపడుతున్నారన్నారు. గత ఐదేళ్ల పాలనే ఇందుకు నిదర్శనమన్నారు. జగనన్న అమలు చేసిన పథకాలను దేశంలోని అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయన్నారు. చదువుతున్న చిన్నారుల మొదలు పండు ముసలి వరకూ అందరికీ ఏదో ఒక రూపంలో సంక్షేమాన్ని అందజేస్తున్నారన్నారు. అమ్మఒడి, రైతు భరోసా, వైఎస్సార్ పెన్షన్ కానుక, జగనన్న తోడు, చేయూత వంటి పథకాల లబ్ధిని మరింత పెంచడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గొర్ల గంగాధర, జెడ్పీటీసీ మంజునాథ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివన్న యాదవ్, మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజులుగా వాహనంలోనే డ్రైవర్ మృతదేహం

గుత్తి రూరల్: మండలంలోని ఎంగిలిబండ శివారులో నిలిపి ఉన్న ఐచర్ వాహనంలో డ్రైవర్ మహమ్మద్ రఫీక్ (58) మృతదేహాన్ని ఆదివారం ఉదయం పోలీసులు గుర్తించారు. వివరాలు.. కర్ణాటకలోని బళ్లారికి చెందిన మహమ్మద్ రఫీక్ ఐచర్ వాహన డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం బళ్లారి నుంచి లోడు తీసుకుని తాడిపత్రికి వెళ్లాడు. అప్పటి నుంచి ఆయన జాడ లేకుండా పోయింది. పలుమార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు బళ్లారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో జీపీఎస్ లోకేషన్ ఆధారంగా మహమ్మద్ రఫీక్ ఫోన్ ఎంగిలిబండ గ్రామ శివారులో 67వ జాతీయ రహదారి పక్కన ఉన్నట్లుగా బళ్లారి పోలీసులు గుర్తించి, రఫీక్ కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో రఫీక్ కుటుంబసభ్యులు ఆదివారం ఉదయం గుత్తి పోలీసులను కలసి సమాచారం ఇచ్చి వారి సాయంతో గాలింపు చేపట్టారు. వాహనంలోనే రఫీక్ మృతదేహాన్ని గుర్తించి, ఆస్పత్రికి తరలించారు. కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుండే రఫీక్ తిరుగు ప్రయాణంలో వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి క్యాబిన్‌లోనే పడుకుని నిద్రలోనే మృతి చెంది ఉంటాడనే అనుమానాలను కుటుంబసభ్యులు వ్యక్తం చేశారు. ఆ దిశగా పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

మూడిళ్లలో చోరీ

కణేకల్లు: మండలంలోని సొల్లాపురం గ్రామంలోని కొకుంట్ల రోడ్డులో నివాసముంటున్న కురుబ రామాంజనేయులు, శివశంకర్, కురుబ మల్లికార్జున ఇళ్లలో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. తాళం వేసిన ఇళ్లలోకి చొరబడిన దుండగులు డబ్బుతో పాటు బంగారు ఆభరణాలను అపహరించారు. పోలీసులు తెలిపిన మేరకు... వేసవి కావడంతో శనివారం రాత్రి భోజనం ముగించుకున్న తర్వాత ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలసి రామాంజనేయులు మిద్దెపైకి వెళ్లి నిద్రించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత 1.30 గంటల సమయంలో దుండగులు తాళం బద్ధలుగొట్టి లోపలకు ప్రవేశించారు. బీరువాలో ఉంచిన రూ.2 లక్షల నగదు, 3 తులాల బంగారు గొలుసును అపహరించారు. అనంతరం పక్కనే ఉన్న శివశంకర్ ఇంట్లో చొరబడ్డారు. ఆ సమయంలో కుటుంబసభ్యులతో కలసి ఇంటికి తాళం వేసి శివశంకర్ మిద్దెపై నిద్రిస్తున్నారు. రూ.50వేల నగదు, 2 తులాల చెవి కమ్మలు, బంగారు గొలుసు అపహరించారు. తర్వాత ఆ ఇంటి పక్కనే కురుబ మల్లికార్జున ఇంట్లో చొరబడి రూ.25 వేల నగదు, 2 తులాల బంగారు నగలు అపహరించుకెళ్లారు. ఆ సమయంలో బంధువుల ఇంట శుభకార్యం ఉండడంతో ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలసి మల్లికార్జున పొరుగురికి వెళ్లాడు. తెల్లవారుజాము 5 గంటలకు నిద్రలేచిన కుటుంబసభ్యులు కిందకు వచ్చి తలుపులు తీసి ఉండడం గమనించి లోపలకు వెళ్లి పరిశీలించారు. బీరువాలోని వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉండడంతో ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆ గ్రామానికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

సీఎం జగన్‌కు ఘన స్వాగతం

తాడిపత్రి: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తాడిపత్రికి వచ్చిన సీఎం వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం లభించింది. స్థానిక పుట్లూరు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉష శ్రీచరణ్, ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ప్రభుత్వ సలహాదారు (విద్య) ఆలూరు సాంబశివారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, పేరం స్వర్ణలత, ఫయాజ్‌బాషా, యువ నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, సాయిప్రతాప్ రెడ్డి, ఏపీ సీడ్స్ డైరెక్టర్ కంచం రామ్మోహన్‌రెడ్డి, యాడికి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, థామస్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు సీఎంకు స్వాగతంపలికారు.

బీసీలంతా జగనన్నకు అండగా నిలవాలి

- వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్ పిలుపు



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో రమేష్‌గౌడ్

అనంతపురం ఎడ్యుకేషన్: బడుగు, బలహీన వర్గాల ప్రజలంతా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికు అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచి 2019 వరకూ ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సంక్షేమం, రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఆదివారం తాడిపత్రిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని రమేష్‌గౌడ్ కలిశారు. అనంతరం రమేష్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. సామాజిక న్యాయం అమలు చేయడంలో భాగంగా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి బీసీలతో పాటు పేదల సంక్షేమం, అభివృద్ధికి తీసుకున్న చర్యలను క్షేత్రస్థాయిలో మరింత లోతుగా తీసుకెళ్లి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నామన్నారు. జగనన్న సీఎం అయిన తర్వాత రెండేళ్లు కరోనాతో తుడిచిపెట్టుకుపోయిందని, మిగిలిన మూడేళ్లలోనే ఇంత పెద్దస్థాయిలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని తెలిపారు. సంక్షేమ పథకాల లబ్ధితో పేదల బతుకుల్లో మార్పులు వచ్చాయన్నారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే పేద వర్గాలు మరింత ఆర్థికంగా బలపడుతాయన్నారు. సామాజిక న్యాయం ఒక్క జగనన్నతోనే సాధ్యమన్నారు. ఈ ఎన్నికల్లో బీసీలంతా జగనన్నకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

గుంతకల్లులో గుమ్మనూరు మార్క్ జులుం

గుంతకల్లు: నియోజకవర్గంలో గుమ్మనూరు జయరాం అడుగు పెడితే అరాచకాలు మొదలవుతాయని జనం ముందుగానే సందేహించారు. జనం సందేహాలు, భయాలను నిజం చేస్తూ ఆదివారం గుంతకల్లు పట్టణంలో గుమ్మనూరు మార్క్ దౌర్జన్యకాండ మొదలైంది. వివరాలు... ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించరాదని ఎన్నికల నిబంధనలు స్పష్టంగా పేర్కొంటున్నాయి. ఈ నిబంధనలను బేఖాతరు చేస్తూ టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరాం వర్గీయులు ఏకంగా గుంతకల్లు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలోని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. గుమ్మనూరు జయరాం తమ్ముడు నారాయణస్వామి, పార్టీ నాయకులు బండారు ఆనంద్, టీడీపీ లీగల్‌సెల్ కార్యదర్శి బీఎస్ కృష్ణారెడ్డి, కోడి శ్రీనివాసులుతో పాటు, 50 మంది వరకూ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. విశ్రాంత ఉద్యోగులకు తాయిలాలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ పలు హామీలను గుప్పించారు. ఈ అంశాన్ని జిల్లా ఎన్నికల అధికారికి కొందరు ఫిర్యాదు చేయడంతో ఆయన ఆదేశాల మేరకు జిల్లా ప్రజారవాణాధికారి అప్రమత్తమై గుంతకల్లు డిపో మేనేజర్ నారాయణస్వామితో ఆరా తీశారు. దీంతో వెంటనే నారాయణస్వామి, సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. అప్పటికే సమావేశం ముగించి టీడీపీ నాయకులు వెళ్లిపోయారు. ఆర్టీసీ ప్రాంగణంలో పేల్చిన టపాకాయల కాగితాలు, వెదజల్లిన పూలు కనిపించాయి. ఎన్నికల ప్రచారానికి బస్టాండ్ ప్రాంగణాన్ని వాడుకోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ విశ్రాంత ఉద్యోగులను డిపో మేనేజర్ నిలదీశారు. ఎన్నికలు ముగిసే వరకూ కార్యాలయానికి తాళం వేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో టీడీపీ అభిమానుల నుంచి సమాచారం అందుకున్న గుమ్మనూరు వర్గీయులు అక్కడకు చేరుకుని దౌర్జన్యానికి తెగబడ్డారు. నారాయణ స్వామి ఆధ్వర్యంలో అనుచరుల అరుపులు, బెదిరింపులతో ఆర్టీసీ ప్రయాణికులు హడలెత్తిపోయారు. నిజానికి ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు సానుభూతితో స్థలాన్ని రిక్రియేషన్ క్లబ్ కోసం అనధికారికంగా ఆర్టీసీ ఉన్నతాధికారులు కేటాయించారు. ఆ స్థలంలో రేకుల షెడ్డు వేసుకుని చెస్, క్యారమ్స్ వంటి ఆటలతో విశ్రాంత ఉద్యోగులు కాలక్షేపం చేస్తున్నారు. ఈ షెడ్డును ఎన్నికల ప్రచారానికి వినియోగించడమే కాక దౌర్జన్యానికి దిగడంతో షెడ్డు తొలగించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. జేసీబీని అక్కడకు రప్పించడంతో గుమ్మనూరు వర్గీయులు మరింత రెచ్చిపోవడంతో అధికారుల వెనక్కు తగ్గారు.

లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి పింఛన్ : కలెక్టర్

అనంతపురం అర్బన్: ప్రభుత్వ ఆదేశాల మేరకు మే, జూన్ నెలల్లో సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. పింఛన్ సొమ్ము కోసం ఎవరూ సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఇందుకు సంబంధించి వివరాలను ఆదివారం ఆయన వెల్లడించారు.

- మే, జూన్ నెలలకు సంబంధించి పింఛన్ సొమ్ము లబ్ధిదారుల ఆధార్ అనుసంధానమై ఎన్‌పీసీఐ ద్వారా నిర్ధారించిన బ్యాంక్ ఖాతాలకు జమ అవుతుంది.
- బ్యాంక్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాని పింఛనుదారులతో పాటు దివ్యాంగులు, మంచానికే పరిమితమైన వారికి, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, నడవలేని స్థితిలో ఉన్నవారికి 1 నుంచి 5వ తేదీ లోపు ఇంటివద్దనే పింఛన్ పంపిణీ చేస్తారు.
- ఈ నెల 30న ప్రతి సచివాలయం, మండల, మునిసిపల్ కార్యాలయాల్లో బ్యాంక్ ఖాతాలకు జమచేసే పింఛనుదారుల వివరాలు, ఇంటివద్దనే పంపిణీ చేయనున్న లబ్ధిదారుల వివరాలు అందుబాటులో ఉంచుతారు.
- మే నెల 1వ తేదీన ఉదయం 8.30 గంటల నుంచి లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు పింఛన్ సొమ్ము జమ అవుతుంది.
- మే నెల 1వ తేదీన బ్యాంక్‌లకు సెలవు ఉన్నందున 2వ తేదీన బ్యాంకుల్లో తగినంత నగదు ఉంచడంతో పాటు పింఛన్ సొమ్ము అందుకునేందుకు వచ్చే లబ్ధిదారుల కోసం ప్రత్యేక ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు.
- ఏదేని కారణం చేత 1వ తేదీన పింఛన్ సొమ్ము బ్యాంక్ ఖాతాలకు జమ కాని వారికి 3వ తేదీన ఇంటి వద్దకే వచ్చి సొమ్ము అందజేస్తారు.

వైభవంగా జనార్దన వేంకటేశ్వరస్వామి రథోత్సవం



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న జనార్దన వేంకటేశ్వరస్వామి మూలవిరాట్



రథాన్ని లాగుతున్న భక్తులు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, తదితరులు

వజ్రకరూరు: మండల కేంద్రంలో వెలసిన జనార్దన వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం ఆలయంలో మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, విశేష అలంకరణ చేశారు. మధ్యాహ్నం మడుగుతేరు ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు పానకం, వడపప్పు పంపిణీ చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం జరిగింది. సాయంత్రం రథంపై ఉత్సవ మూర్తులను అధిష్టింపజేశారు. సర్పంచ్ మోనాలిసా, ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేక పూజలు చేసి భక్తుల గోవింద నామస్మరణ మధ్య ఉత్సవాన్ని ప్రారంభించారు. కాగా, ఉదయం ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఉరవకొండ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు.


13వ డివిజన్‌లో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ


ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వంకదారు వెంకటకృష్ణ

బాబు హామీలు కాగితాలకే పరిమితం

- ఆయన ఇచ్చే హామీలు నమ్మి మోసపోవద్దు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే సంక్షేమం, అభివృద్ధి
- ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ'లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ

అనంతపురం కార్పొరేషన్: చంద్రబాబు ఇచ్చే మోసపూరిత హామీలు నమ్మొద్దు. ఆయన హామీలన్నీ కాగితాలకే పరిమితం అవుతాయని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నగరంలోని 13వ డివిజన్‌లోని సున్నపువీధి, ఉమానగర్ ప్రాంతాల్లో ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణతో కలసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ ప్రాంతంలోని ప్రతి గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలును తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి అడ్రస్ లేదన్నారు. రావాలి జగన్.. కావాలి జగన్ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలకు ఒక్క అవకాశం ఇవ్వమని కోరామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రూ.2,300 కోట్ల సంక్షేమం, రూ.1,045 కోట్ల అభివృద్ధి చేసి చూపామన్నారు. రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీని ఆదరించాలన్నారు. మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలిస్తే.. రెట్టింపు సంక్షేమం, అభివృద్ధి అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చారన్నారు. ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణ మాట్లాడుతూ దేశచరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమ విప్లవాన్ని తీసుకువచ్చారన్నారు. నవరత్నాల ద్వారా పేద ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయన్నారు. వైఎస్సార్‌సీపీలోనే బీసీలకు రాజ్యాధికారం లభించిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు బీసీలను వాడుకుందని ధ్వజమెత్తారు. బీసీలు అన్నివిధాల అభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో పార్టీ అనంతపురం, హిందూపురం నియోజకవర్గాల డిప్యూటీ రీజినల్ కో–ఆర్డినేటర్ రాగే పరుశురాం, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్ బాషా, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్, కార్పొరేటర్లు బండి నాగమణి, సంపంగి రామాంజనేయులు, ఇసాక్, మునిశేఖర్, అబూసలేహా, కమల్‌భూషణ్, అంకె కుమారమ్మ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణ, అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, సైపుల్లా బేగ్, ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి, కొత్రపాడు హుస్సేన్ పీరా, ఎగ్గుల శ్రీనివాసులు, కృష్ణవేణి, నాయకులు శివబాల, తానీషా, ఇషాక్, కృష్ణమూర్తి, పెన్నోబులేసు, మన్నల సత్యనారాయణ, అనిల్‌కుమార్ గౌడ్, లింగాల రమేష్, నల్లప్పరెడ్డి, చంద్రయాదవ్, జావెద్, గోపాల్ మోహన్, గుజరీ వెంకటేష్, మారుతీ నాయుడు, దాదాఖలందర్, బండి శ్రీకాంత్, కేశవరెడ్డి, శోభాబాయి, ఉష, భారతి, దేవి, సుజాత రెడ్డి, సుహాసిని, హజరాంబీ, కమర్‌తాజ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు 2వ డివిజన్‌లో..

నగరంలోని 2వ డివిజన్‌లో సోమవారం ఉదయం 7 గంటలకు ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. డివిజన్‌లో భాగ్యనగర్ 7వ క్రాస్ నుంచి కార్యక్రమం మొదలవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్‌సీపీలోకి వంకదారు వెంకటకృష్ణ

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టీడీపీకి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. టీడీపీ అనంతపురం పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ వంకదారు వెంకటకృష్ణ ఆదివారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వంకదారు వెంకటకృష్ణ రాయలసీమ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ అడ్వైజరీ చైర్మన్‌గా ఉన్నారు. వంకదారు వెంకటకృష్ణతో పాటు ఆర్యవైశ్య నాయకులు చిందనూరు నగేష్ కూడా వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎగ్గుల శ్రీనివాసులు, శివాలయం చైర్మన్ కలవల సతీష్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ భానుకోట రమేష్, నాయకులు మచ్చ మధు, సిరుగుప్ప వెంకటేష్, తల్లం మురళీ, సుంకు రమేష్, కృష్ణం రఘు, ఎస్‌వీ సత్యనారాయణ గుప్తా, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

దోచుకోవడమే పరిటాల నైజం


రోడ్డు షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి


రాప్తాడులో భారీ జన సందోహంతో సాగుతున్న రోడ్డు షో

- 25 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా ప్రజలకు చేసిందేమీ లేదు
- ఈమె హయాంలోనే జాకీ పరిశ్రమ వెనక్కి వెళ్లి పోయింది
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

రాప్తాడు: వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన పరిటాల సునీత నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యం. ఒక్క మంచి పని కూడా చేయకుండా రూ.వేల కోట్లను దోచుకుందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన రాప్తాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత మహిళలు ఎమ్మెల్యేకు హారతులతో స్వాగతం పలికారు. స్థానిక బస్టాండ్‌లో కనకదాసు, వాల్మీకి విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగన్‌మోహన్ రెడ్డి ఏదైనా హామీ ఇస్తే తప్పక నేరవేర్చుతారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా మెనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. రౌడీషీటర్లను అడ్డు పెట్టుకుని ప్రచారం చేసి.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి ఎన్నికల్లో గెలవాలనుకోవడం సునీత అవివేకానికి నిదర్శనమన్నారు. రాప్తాడును ఆదాయ వనరుగా మార్చుకుని రూ.కోట్లకు పడగలెత్తారని ఆరోపించారు. మంత్రిగా ఉన్న సమయంలో కనీసం తాగు నీటి సమస్యను పరిష్కరించలేదన్నారు. దశాబ్దాలుగా అధికారాన్ని వెలగబెట్టినా సొంత మండలంలో పేరూరు డ్యాంకు నీరందించలేక పోయారని మండిపడ్డారు. గతంలో మంత్రిగా ఉన్న లోకేష్ (పప్పు) రాప్తాడులో జాకీ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి రూ.వంద కోట్లు విలువ చేసే భూమిని కేవలం రూ.3 కోట్లకు అమ్ముకున్నారన్నారు. ఆ తర్వాత కంపెనీకి పరిటాల కుటుంబానికి బేరాలు కుదరకపోవడంతో 2018 లోనే జాకీ పరిశ్రమ వెళ్లిపోయిందన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందకుండా పరిటాల కుటుంబం అడ్డుపడిందని తెలిపారు.

లక్ష ఎకరాలకు సాగు నీరిస్తాం..

నియోజకవర్గంలో ప్రతి చెరువుకు నీళ్లు ఇచ్చామని తెలిపారు. లక్ష ఎకరాలకు నీరు ఇచ్చేందుకు మూడు రిజర్వాయర్లను జనగన్న చొరవతో మంజూరు చేయించుకున్నట్లు పేర్కొన్నారు. మూడు రిజర్వాయర్ల నిర్మాణం పూర్తయితే లక్ష ఎకరాలకు సాగు నీరు ఇస్తామని వెల్లడించారు. చెన్నేకొత్తపల్లి మండలంలో చిత్రావతి నదిలో వెల్దుర్తి వద్ద వరదల్లో మునిగిపోతున్న పది మందిని హెలికాప్టర్ ద్వారా రక్షించి ప్రాణాలను సైతం కాపాడమన్నారు. కొవిడ్ సమయంలో కూడా వేల మందికి వైద్య సదుపాయం కల్పించామని పేర్కొన్నారు. కరోనా సమయంలో రెండు కోట్లతో ఆక్సిజన్ యంత్రాలు కొనుగోలు చేశామన్నారు. రాప్తాడు మండలంలో శాశ్వతంగా సాగు నీటి సమస్య తలెత్తకుండా తోపుదుర్తిలో డ్యాం నిర్మించి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే మండలా వ్యాప్తంగా తాగునీటి సమస్య పరిష్కరించేందుకు, మండలంలో 20 వేల ఎకరాలకు సాగు నీటిని అందించేందుకు తోపుదుర్తి రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నట్లు గుర్తు చేశారు. రిజర్వాయర్ నిర్మాణం కూడా రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. తోపుదుర్తిలో డ్యాం కట్టేందుకు 1400 ఎకరాలకు త్యాగం చేశామని, తోపుదుర్తిలో డ్యాం కడితే రాప్తాడు మండలం కోనసీమగా తయారవుతుందన్నారు. అదే డ్యాం నుంచి ప్రతి ఇంటికి పైప్‌లైన్ కూడా తీసుకువచ్చి తాగు నీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

100 ఇళ్లను కూల్చేశారు..

రాప్తాడులో 100 ఇళ్లను పరిటాల సునీత కూల్చి వేయడం జరిగింది. వీరందరికీ జగనన్న కాలనీలో ఇళ్లను మంజూరు చేయించామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఐదేళ్లలో రాప్తాడును ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. నియోజకవర్గానికి 17 వేల ఇళ్లను తెచ్చుకున్నామని తెలిపారు. 17 వేల ఇళ్ల పట్టాలను ఇచ్చామని పేర్కొన్నారు. అలాగే 2 వేల బోర్లు వేయించామని గుర్తు చేశారు. పేరూరు డ్యాంకు నీళ్లు తెచ్చుకున్నామని వెల్లడించారు. బంగారు గనులు తెరిపించామని, 1,350 మెగావాట్లు అంటే దాదాపుగా రూ.7 వేల కోట్లు పెట్టుబడులు కేంద్ర ప్రభుత్వ సంస్థ జిందాల్ కంపెనీ ద్వారా తెచ్చుకున్నామన్నారు. నియోజకవర్గంలో 1350 మెగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఇప్పటికే 6 వేల మందికి ఉపాధి కల్పించామని చెప్పారు.గార్మెంట్ పరిశ్రమలకు ఆలమూరు జగనన్న కాలనీ దగ్గర 11.50 ఎకరాల భూమి కేటాయించడం జరిగిందన్నారు.

కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గొర్రెలు, మేకల సొసైటీ చైర్మన్ పసుపుల నరసింహ గౌడ్, ఎన్నికల విభాగం మండల ఇన్‌చార్జి చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ గవ్వల పరంధామ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, బీసీ సెల్ నాయకులు పసుపుల ఆది, నాయకులు ఎల్ఐసీ వెంకటరాముడు, సాకే చంద్ర, జయన్న, చిరుతల నాగేంద్ర, గంజి అభి, పూజారి ఓలయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారికి సత్కారం


నూతన జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం: అనంతపురం జిల్లా నూతన క్రీడాభివృద్ధి శాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్కే షఫీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా హాకీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎస్. అనిల్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ అక్రం బాషా, హాకీ సీనియర్ క్రీడాకారుడు హెచ్.వెంకటేష్, కబడ్డీ హెడ్ కోచ్ ఆర్. రామయ్య తదితరులు అభినందించారు.

శభాష్ నవ్యశ్రీ


నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందుకుంటున్న నవ్యశ్రీ

ఆత్మకూరు: మండలంలోని హోలిస్పిరిట్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని నవ్యశ్రీ జోనల్ స్టేట్ లెవల్ చాంపియన్‌లో ద్వితియ స్థానాన్ని కైవశం చేసుకుంది. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లెవల్ కాంపిటీషన్ ఇన్ బేసిక్ మ్యాథ్స్‌లో సత్తా చాటింది. ఈ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన నవ్యశ్రీని పాఠశాల ప్రిన్సిపాల్ సుశీల, యాజమాన్య సిబ్బంది అభినందించారు. విద్యార్థులంతా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఇటీవల విడుదలైన పది పరీక్ష ఫలితాల్లో లక్ష్మీశరణ్య అనే విద్యార్థిని 575 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిందని తెలియజేశారు.

పంపనూరులో ప్రత్యేక పూజలు


అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వరుడు

ఆత్మకూరు: పంపనూరులోని సర్పరూప సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం [illegible] పూజలు, పూజాలను [illegible] పాటు అన్నదానం చేశారు.

వైఎస్సార్‌సీపీ తరఫున విస్తృత ప్రచారం


ఆకుతోటపల్లి పంచాయతీలో ప్రచారం చేస్తున్న తోపుదుర్తి నయనతారెడ్డి


కక్కలపల్లికాలనీలో ఓటు అభ్యర్థిస్తున్న తోపుదుర్తి శైలజా రెడ్డి


విద్యారణ్య నగర్‌లో పథకాలను వివరిస్తున్న తోపుదుర్తి మనోరమ రెడ్డి

రాప్తాడురూరల్: హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంత, రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం తోపుదుర్తి కుటుంబానికి చెందిన తోడికోడళ్లు అనంతపురం రూరల్ మండలంలో విస్తత ప్రచారం చేపట్టారు. తోపుదుర్తి నయనతారెడ్డి, తోపుదుర్తి శైలజా రెడ్డి, తోపుదుర్తి మనోరమ రెడ్డి ఒక్కొక్కరు ఒక్కో పంచాయతీలో ప్రచారం చేశారు. ఆకుతోటపల్లి పంచాయతీ శిల్పా లేపాక్షి నగర్, శివదస్ టౌన్ షిప్, బాలాజీ విల్లాస్‌లో తోపుదుర్తి నయనతారెడ్డి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ప్రతి ఇంటిలోనూ తమ ఆడబిడ్డలా తోపుదుర్తి నయనతా రెడ్డిని అక్కున చేర్చుకున్నారు. ఆప్యాయంగా మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌దత్తరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కక్కలపల్లి కాలనీ పంచాయతీ పరిధిలోని పిల్లిగుండ్ల కాలనీ, బాలాజీ విలాస్, ఐజీ నగర్‌లో తోపుదుర్తి శైలజా రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో గంగుల భానుమతి, మండల కన్వీనర్ కె.రాధమ్మ, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ యాదవ్, భూమిరెడ్డి సావిత్రమ్మ, సర్పంచ్ తేజశ్విని, డాక్టర్ శీనా, వార్డు మెంబర్లు సుకుమార్, రామస్వామి, నాయకులు చిన్నపరెడ్డి, ఫేక్ ఫర్జానా, సుంకన్న, రమేష్, ప్రసాద్, మైఖేల్, సూరి యాదవ్, ఖలందర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. పాపంపేట పంచాయతీ పరిధిలోని విద్యారణ్య నగర్‌లో తోపుదుర్తి మనోరమ రెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ లబ్ధి జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు ఇలానే కొనసాగాలంటే మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మీ, ఎంపీటీసీ సందీప్ యాదవ్, నాయకులు మాదన్న, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉనికి కోసం టీడీపీ అవస్థలు

- వైఎస్సార్‌సీపీ నాయకులకు బలవంతంగా కండువాలు వేస్తున్న వైనం


తోపుదుర్తి చందు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కొడిమి గ్రామస్తులు

రాప్తాడురూరల్: నియోజకవర్గంలో ఉనికి కాపాడుకునేందుకు టీడీపీ పడరానిపాట్లు పడుతోంది. ఓవైపు ప్రలోభాలకు గురి చేస్తూ, మరోవైపు గ్రామాల్లో వర్గాలుగా విభజించి బలవంతంగా పార్టీ కండువాలు కప్పుతున్నారు. దీంతో తమ పార్టీ ఏదో గెలిచిపోతోందనే భ్రమను ప్రజల్లో కలిపించేకుందుకు కుటిలయత్నాలు చేస్తోంది. తాజాగా ఆదివారం అనంతపురం రూరల్ మండలం కొడిమి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులు కుమ్మర చంద్ర, కుమ్మర లక్ష్మీనారాయణ, కుమ్మర చాముండేశ్వరి, కుమ్మర అంజి, కుమ్మర రమేష్‌కు టీడీపీ నాయకులు బలవంతంగా ఆ పార్టీ కండువాలు కప్పారు. వారంతా తమ పార్టీలోకి చేరినట్లు బిల్డప్ ఇస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. తమను గ్రామంలోని కొందరు టీడీపీ నాయకులు ప్రలోభాలకు గురి చేసి బలవంతంగా తీసుకెళ్లి కండువాలు కప్పారంటూ వారు వాపోయారు. సాయంత్రం వైఎస్సార్‌సీపీ రాప్తాడు నియోజకవర్గ సీనియర్ నాయకులు తోపుదుర్తి చందు ఆధ్వర్యంలో తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరారు. తోపుదుర్తి చందు వారికి కండువాలు కప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కొడిమి నాయకులు బండి పవన్, తిరుపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆత్మకూరులో ఎన్నికల ప్రచారం

ఆత్మకూరు: మండల కేంద్రంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రచారంలో తోపుదుర్తి నయనతారెడ్డి పాల్గొంటారని వెల్లడించారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

ముగ్గురు వలంటీర్ల సస్పెన్షన్

అనంతపురం అర్బన్: ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై చర్యల్లో భాగంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.వినోద్‌కుమార్ ఆదివారం ముగ్గురు వలంటీర్లను సస్పెండ్ చేశారు. కణేకల్లు మండలం హులికెర గ్రామ వలంటీర్ ఎస్. సురేష్, డి.హీరేహాళ్ మండలం సోమలాపురం గ్రామ వలంటీర్ యు.చైత్ర, బొమ్మనహాళ్ మండలం కొలగనహళ్లి గ్రామ వలంటీరు వడ్డె భాస్కర్ సస్పెన్షన్‌కు గురయ్యారు.

మోసం చేయడం బాబుకు అలవాటే


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎన్నికల మండల ఇన్‌చార్జి చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి

రాప్తాడు: చంద్రబాబు బూటకపు హామీలను నమ్మొద్దు. వైఎస్సార్‌సీపీకి మరోసారి మీ విలువైన ఓటు వేసి ఆశీర్వాదించాలని ఎన్నికల విభాగం మండల ఇన్‌చార్జి చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పుల్లలరేవు గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. అలాగే ఉపాధిహామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నాడన్నారు. గతంలో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఒకటి కూడా సరిగా అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేసిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. రైతులకు రుణమాఫీ, అక్క చెల్లెమ్మలకు డ్వాక్రా రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం అని చెప్పి మోసం చేశాడని తెలిపారు. టీడీపీ హయాంలో సిఫారసు ఉన్న వారికి మాత్రమే పథకాలు అందించారన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో పేదలను ఇబ్బందులకు గురి చేశారన్నారు. అధికారం కోసం మళ్లీ చంద్రబాబు పొత్తులతో వస్తున్నారని.. ఓటుతో ఆయనకు బుద్ధి చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి జగనన్నను ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

విజయవాడ స్పోర్ట్స్: రెండున్నరేళ్ల ఓ బుడతడు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడు. వివరాలు.. విజయవాడకు చెందిన కొప్పరపు నాగవెంకట అభిరామ్ ఏ నుంచి జెడ్ వరకు ఆల్ఫాబెట్ ఆర్డర్‌ను చకాచకా చెప్పేసి, 1 నుంచి 20 అంకెలను గుర్తించేసి, పలు రకాలైన ఫ్రూట్స్ పేర్లు, కూరగాయల పేర్లు, రంగుల పేర్లు, మానవ శరీర భాగాల పేర్లు, ఐదు దేశాల రాజధాని పేర్లు చెప్పేసి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్నాడు. అభిరామ్ ప్రస్తుతం నగరంలోని దుర్గా అగ్రహారంలో తల్లిదండ్రులు జయలక్ష్మీ సాయి, సాయిశంకర్‌తో కలిసి ఉంటున్నాడు. సొంతూరు అనంతపురం. అభిరామ్ చురుకుదనాన్ని గ్రహించిన తల్లిదండ్రులు.. అభిరామ్ చెప్పే పై అంశాలను వీడియో తీసి అమృత్‌సర్‌లోని ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రతినిధులకు 45 రోజుల క్రితం పంపారు. 16 నిమిషాల వీడియోలో అభిరామ్ ట్యాలెంట్‌ను గుర్తించిన ప్రతినిధులు అతడికి సూపర్ ట్యాలెంటెడ్ కిడ్ విభాగంలో ఈనెల 26వ తేదీన బుక్‌లో చోటు కల్పించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

రాప్తాడు: రాప్తాడుకు చెందిన టీడీపీ నాయకులు అమర్ నాథ్, నరసింహులు టీడీపీని వీడారు. ఆదివారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోకి జోరుగా చేరికలు


ఎమ్మెల్యే అనంత సమక్షంలో పార్టీలో చేరిన యువకులు


ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన ప్రభాకర్

అనంతపురం కార్పొరేషన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. ఇటీవల అనంతపురంలో టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి వెంకటప్రసాద్ సమక్షంలో టీడీపీలోకి చేరిన వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. వైఎస్సార్‌సీపీ జేసీఎస్ కన్వీనర్ చింతా సోమశేఖర్ రెడ్డి, పార్టీ కార్యదర్శి రాధాకృష్ణ, నాయకులు అమర్‌నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో ప్రభాకర్ వైఎస్సార్‌సీపీలో చేరారు. అదేవిధంగా పాతూరు చెందిన యువత (నూతన ఓటర్లు) ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో జీఎం వసీం, చరణ్, తంజిల్, ఎస్ వసీం, ఇలియాజ్, శ్రావణ్, ఇమ్రాన్, అజ్మల్, నదీమ్, సర్ఫరాజ్, జగదీష్, లోకేష్, జీవన్, ప్రణయ్, కమల్, తదితరులు ఉన్నారు.

ఇద్దరికి గాయాలు

గుత్తి: పట్టణ శివారులోని కోళ్ల ఫారం సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఘటనలో శ్రీనివాసులు, శ్రీధర్ గాయపడ్డారు. ప్యాపిలికి చెందిన వారు బైక్‌లో గుత్తికి వచ్చారు. పని ముగించుకుని ప్యాపిలికి వెళ్తుండగా కోళ్ల ఫారం సమీపంలో ఎదురుగా ఆటోను ఢీకొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికులు గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

క్లుప్తంగా

ఉచిత ఖత్నా క్యాంపు



వైద్యులను సత్కరిస్తున్న దృశ్యం

ఉరవకొండ: ఉరవకొండ హజరత్ సయ్యద్‌షా జమాలుద్దీన్ ఖాద్రీ దర్గా ఆవరణలో ఆదివారం జామియా తాసీరియా ఎడ్యుకేషన్, చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో సయ్యద్ అజ్మతుల్లా హుసేనీ, హజ్రత్ తకీబాబా, సయ్యద్ తాసీర్‌బాబాల దివ్య ఆశీస్సులతో ఉచిత ఖత్నా క్యాంపు నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 70 మంది పేద ముస్లిం కుటుంబాల పిల్లలకు ఖత్నా నిర్వహించారు.

విశ్వేశ్వరరెడ్డికి మద్దతుగా ప్రచారం



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కూడేరు: మండల కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర రెడ్డికి మద్దతుగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం ప్రచారం చేశారు. పార్టీ నేతలు ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ రామదుర్గం క్రిష్టప్ప, కోఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, పార్టీ మండల జనరల్ సెక్రటరీ రామాంజనేయులు, నేతలు హరిజన సంగప్ప, శ్రీకాంత్ , వేణుగోపాల్, శివరావు, రాజు, ఈశ్వరయ్య, సాధిక్ పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం



విడపనకల్లులో ప్రచారం చేస్తున్న దృశ్యం

విడపనకల్లు: మండల కేంద్రంలో యువజన నాయకుల దేశాయ్ సిద్ధార్థ, మాజీ సర్పంచు దేశాయ్ చంద్రనాథ్,ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న, బీసీసెల్ నాయకుడు కురుబ గిరిబాబు ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం చేశారు. సుబ్బలక్ష్మి కాలనీ, బీసీ కాలనీలో ప్రతి ఇంటి వద్ద వైఎస్సార్‌సీపీకి ఆదరణ వస్తుందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు ఉలిగన్న, యువరాజు, సచివాలయ కన్వీనర్ నాగరాజు,బెస్తా ఎర్రిస్వామి, అడవప్ప, జనార్దనరెడ్డి, నగేష్, బసవరాజు, తిప్పయ్య, శివప్ప, సురేష్, వీరేష్, రామాంజిని, చింతకుంట నాగరాజు పాల్గొన్నారు.

5న కంటి వైద్య శిబిరం

పామిడి: పట్టణంలోని కల్యాణ మండపంలో వచ్చే నెల 5న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి నల్లపాటి తిరుపతినాయుడు, అధ్యక్షురాలు శాంతిప్రియ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. బెంగుళూరులోని శంకర కంటి ఆసుపత్రి వైద్య నిపుణులచే కంటి పరీక్షలతో పాటు ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎన్నికల నిఘా వేదిక కోఆర్డినేటర్‌గా ఓబులేసు

ఉరవకొండ: ఏపీ ఎన్నికల నిఘా వేదిక నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగమల్లి ఓబులేసు నియమితులయ్యారు. ఆదివారం అనంతపురంలో ఎన్నికల నిఘా వేదిక సమావేశం జరిగింది. జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ నబీరసూల్ చేతుల మీదుగా నాగమల్లి ఓబులేసు నియామక పత్రం అందుకున్నారు.

రెండ్రోజులు నీటి సరఫరా బంద్

కూడేరు: మండలానికి రెండురోజుల పాటు తాగునీటి సరఫరా బంద్ అవుతుందని సూపర్ వైజర్ మంజునాథ్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉరవకొండ తాగునీటి ప్రాజెక్ట్‌లో వాల్వ్ దెబ్బతినిందని, మరమ్మతులు చేయడానికి రెండు రోజుల సమయం పడుతుందన్నారు. ఈ విషయాన్ని మండల ప్రజలు గమనించి, సహకరించాలని ఆయన కోరారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అగ్ని ప్రమాదం

గుత్తి: పట్టణంలోని 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆదివారం రాత్రి విద్యుత్ ప్రమాదం సంభవించింది. సబ్ స్టేషన్లోని ఓ ట్రాన్స్‌ఫార్మర్ అధిక ఉష్ణోగ్రత వల్ల బ్లాస్ట్ అయింది. దీంతో మంటల చెలరేగాయి. విద్యుత్ సిబ్బంది, స్థానికులు శత విధాలా ప్రయత్నించి మంటలు ఆర్పారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బ్లాస్ట్ కావడంతో గుత్తితో పాటు గుంతకల్లు ఉరవకొండ, పత్తికొండ, ఆదోని పట్టణాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడానికి అధికారులు, సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వజ్రకరూరు: మండలంలోని కమలపాడుకు చెందిన కురుబ హనుమక్క అనే మహిళ శనివారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందింది. ఆదివారం ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి కమలపాడులోని మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక నాయకులు వెంకటరెడ్డి, అల్లెప్ప, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి సీఎం చేసుకుందాం

• ఎమ్మెల్యే వైవీఆర్

పామిడి: రాష్ట్ర సంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకుందామని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కోరారు. ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో టీడీపీ నుంచి ముస్లిం కుటుంబాలు పార్టీలో చేరిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. అభివృద్ధిని చూసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్సార్‌సీపీని మరోసారి అధికారంలోకి తేవాలన్నారు. కులమతాలు, పార్టీల బేధం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పాలన అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు వస్తున్న జనాదరణే ఇందుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ జనసునామీతో చంద్రబాబు అండ్‌కో పార్టీలకు వెన్నులో ఒణుకు పుడుతోందన్నారు. ఇంటిపన్నుల తగ్గింపుతో పాటు మౌలికవసతుల కల్పనే ధ్యేయంగా పామిడిని అభివృద్ధి పథంలో పయనింపజేశామన్నారు. ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో పేకాట క్లబ్‌ల ఏర్పాటు, వసూళ్ల దందాకు పాల్పడే గుంతకల్లు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ అంటేనే సొంతపార్టీతో పాటు నియోజకవర్గ ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయన్నారు. ప్రజలకు ఏ ఒక్క మేలు చేయని చంద్రబాబును ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

పామిడిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం 14వ వార్డు ముస్లిం మైనార్టీ నాయకులు గౌస్, జిలాన్ ఆధ్వర్యంలో 50 ముస్లిం కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కండువాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ముస్లింల అభ్యున్నతికి సీఎం జగన్ పాటుపడ్డారని, అందుకే వైఎస్సార్‌లోకి చేరామని పార్టీతీర్థం తీసుకున్న వారు తెలిపారు.



పామిడిలో ముస్లింలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

మేనిఫెస్టో.. భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాంటిది



మాట్లాడుతున్న గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో ఓ భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి పవిత్రమైనదని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం జగన్ చెప్పాడంటే చేసి చూపిస్తాడన్నారు, మాట తప్పని...మడమ తిప్పని నేత వైఎస్ జగన్ అన్నారు. గతంలో ఇచ్చిన మేనిఫెస్టో నవరత్నాలను యథాతథంగా కొనసాగించడంతో పాటు పథకాల లబ్ధిలో పెంపు, రెట్టింపుతో కొత్త మేనిఫెస్టోతో జగన్ ప్రజల ముందుకు వచ్చారన్నారు. గతంలో మేనిఫెస్టోలో ఒక్క హామీని కూడా నెరవేర్చని చంద్రబాబు ఏ ముఖం పెట్టుకొని ప్రజలకు ఓటు అడుగుతారంటూ? ప్రశ్నించారు. సాధ్యంకాని సూపర్‌సిక్స్ పథకాలతో బురిడీ కొట్టించాలన్న బాబు అండ్‌కో పార్టీల మోసపూరిత హామీలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన అందించిన జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవడంతోపాటు ఎమ్మెల్యేగా తనను ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలంటూ ఆయన ఓటర్లను అభ్యర్థించారు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను కలసిన ఎమ్మెల్యే వైవీఆర్



సీఎం జగన్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తాడిపత్రికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోను గడపగడపకూ తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకు సీఎం జగన్ సూచించారు. అలాగే నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారం గురించి సీఎం ఆరా తీశారు.

నేడు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

గుత్తి రూరల్: మండలంలోని పి.ఎర్రగుడి, అనగానదొడ్డి, పెద్దొడ్డి, మార్నేపల్లి, చెర్లోపల్లి, పూలకుంట, బ్రాహ్మణపల్లి, ఈశ్వరపల్లి గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ప్రచారంలో పాల్గొంటున్నట్లు ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ సుభాష్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఉదయం 9 గంటలకు పి.ఎర్రగుడి నుంచి ప్రచారం ప్రారంభం అవుతుందని జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని వారు కోరారు.

నేడు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం

బెళుగుప్ప: మండలంలోని బూదివర్తి, శ్రీరంగాపురం, నక్కలపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ప్రచారం చేయనున్నట్లు వైఎస్సార్‌సీపీ నేతలు మచ్చన్న, పెద్దన్న, మమత,శివలింగప్ప ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి బూదివర్తి, తదుపరి శ్రీరంగాపురం తర్వాత నక్కలపల్లి గ్రామాల్లో ప్రచారం ఉంటుందన్నారు.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట

గుత్తి రూరల్: మండలంలోని పి.ఎర్రగుడి గ్రామంలో ఆదివారం సీతారామలక్ష్మణులు, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వేకువజాము నుంచి అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకం, అర్చన, కుంకుమార్చన చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలను పురస్కరించుకొని సప్తమాంకములు అనే నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

వైవీఆర్‌ను మరోసారి దీవించండి



2వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ భవానీ, వైస్ చైర్‌పర్సన్ మైమూన్, నిషితారెడ్డి

గుంతకల్లుటౌన్: వైఎస్సార్‌సీపీ గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్ మైమూన్, ఎమ్మెల్యే కుమార్తె నిషితారెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని 2వ వార్డు కౌన్సిలర్ మెహరున్నీసా ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జగనన్న విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో ద్వారా ప్రజలకు జరగబోయే మేలును వివరించారు. ఎంపీగా శంకర్‌నారాయణ, ఎమ్మెల్యేగా వైవీఆర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు పీఎస్.మస్తాన్, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 1వ వార్డులో పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.నాగేంద్ర ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి పాల్గొని ఎమ్మెల్యేగా వైవీఆర్, ఎంపీగా శంకర్‌నారాయణను గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు యుగంధర్‌రెడ్డి, సుధాకర్‌యాదవ్, విష్ణు, నాగేంద్ర, రాజశేఖర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని 16వ వార్డు కౌన్సిలర్ అర్షియా బేగం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఎమ్మెల్యే అల్లుడు శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి జగనన్న విడుదల చేసిన కొత్త మేనిఫెస్టోలోని హామీల గురించి వివరించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు యూనస్, మల్లికార్జున శాస్త్రీ, జేసీఎస్ కన్వీనర్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

గుత్తి: పట్టణ శివారులోని కోళ్ల ఫారం సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఘటనలో శ్రీనివాసులు, శ్రీధర్ గాయపడ్డారు. ప్యాపిలికి చెందిన వారు బైక్‌లో గుత్తికి వచ్చారు. పని ముగించుకుని ప్యాపిలికి వెళ్తుండగా కోళ్ల ఫారం సమీపంలో ఎదురుగా ఆటోను ఢీకొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికులు గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పల్లె పల్లెలోనూ విశ్వన్నకు అపూర్వ స్వాగతం



కమలపాడు తండాలో విశ్వేశ్వరరెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు, నాయకులు



వజ్రకరూరు మండలం కమలపాడుతండాలో రోడ్‌షో నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి,నాయకులు

వజ్రకరూరు: మండలంలోని కమలపాడు, కమలపాడుతండా, గూళ్యపాళ్యం గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా కమలపాడులో వై.విశ్వేశ్వరరెడ్డికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి, పూలవర్షం కురిపిస్తూ స్వాగతంపలికారు. అనంతరం విశ్వేశ్వరరెడ్డి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం రోడ్‌షో నిర్వహించారు.

ప్రజలను వంచించడమే చంద్రబాబు నైజం..

కమలపాడు మెయిన్‌బజార్‌లో ఏర్పాటు చేసిన సభలో విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రజలను వంచించడమే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నైజమన్నారు. 2014 ఎన్నికల్లో 600లకు పైగా హామీలు గుప్పించి, అధికారంలోకొచ్చిన తర్వాత వాటన్నింటినీ విస్మరించారన్నారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలు ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశాయన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. పార్టీలకతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అనంతరం కమలపాడుతండా, గూళ్యపాళ్యం గ్రామంలో వై.విశ్వేశ్వరరెడ్డి ప్రచారం చేశారు.

ఈ కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్రకార్యదర్శి వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శైలజారెడ్డి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, సర్పంచులు కురుబ తిరకమ్మ, కురుబ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, యువజన విభాగం జిల్లా కార్యదర్శి సందీప్‌రెడ్డి, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు నబీరసూల్, పార్టీ లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ఉమాపతి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శులు డిష్ సురేష్, వశికెర రమేష్, సీనియర్ నాయకుడు వైద్యనాథరెడ్డి, మాజీ సర్పంచు యోగానంద, స్థానిక నాయకులు కురుబ అల్లెప్ప,ఎడీ మనోహర్, పీడీరాజు, రమే ష్, ప్రకాష్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ప్రభాకర్, చంద్రకాంత్‌రెడ్డి, మల్లేష్‌రెడ్డి, నగేష్, వీరేష్, ఖాసీమ్, వెంకటేష్, నవీన్, షఫి, హరిప్రసాద్, నారాయణనాయక్, రాజు నాయక్, స్వామినాయక్, అంజి నాయక్, కమల్ నాయక్, క్రిష్ణనాయక్, వెంకటేష్ నాయక్, అచ్చ నాయక్, చికేనాయక్, శంకర్‌నాయక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



బీసీ కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు

గుత్తి: పట్టణంలోని బీసీ కాలనీలో ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీ గుత్తి ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గుంతకల్లు ఎమ్మెల్యేగా వెంకటరామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోనా మురళీధర్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ రెడ్డి, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్దన్ రెడ్డి, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, రంగప్రసాద్‌రాయల్, సీవీ రంగారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, శామ్యూల్, అన్వర్, లాలు,జీపు రమణ, కౌన్సిలర్లు వరదరాజులు, కేవీ రమణ, నరేష్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారు



మాట్లాడుతున్న గోపీనాథ్

గుంతకల్లుటౌన్: ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి జనరంజక పాలన సాగించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని వైఎస్సార్‌సీపీ జిల్లా సచివాలయాల కోఆర్డినేటర్ గోపీనాథ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతీడ్డి అన్నారు. ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్యనేతల సమావేశం నిర్వహించారు. జగనన్న ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో గురించి వారు వివరించారు. జగనన్న మాటిచ్చాడంటే ఎన్ని ఇబ్బందులెదురైనా ఆ మాటను నెరవేర్చగలిగే సమర్థత కలిగిన నాయకుడని గడిచిన ఐదేళ్లలో నిరూపితమైందన్నారు. మేనిఫెస్టో విడుదల సందర్భంగా చేసిన ప్రసంగం జగనన్న నిజాయతీకి అద్దం పట్టిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు సూపర్ సిక్స్ పేరిట అలవికాని వాగ్దానాలతో అరచేతిలో వైకుంఠం చూపుతున్నారని విమర్శించారు. జగనన్న ఆవిష్కరించిన ఎన్నికల మేనిఫెస్టో–2024ను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మైమూన్, గుత్తి మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్‌పర్సన్ వరలక్ష్మి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్వీఆర్, మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప, పామిడి ఎంపీపీ భోగాతి మురళీరెడ్డి, పార్టీ మూడు పట్టణ, మండలాల అధ్యక్షులు సుంకప్ప, మోహన్, గోవర్ధన్‌రెడ్డి, కుమార్, నారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు జింకల రామాంజనేయులు, ఖలీల్, సుభాష్‌రెడ్డి, రంగస్వామి, మధుసూదన్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ భీమలింగప్ప, నాయకులు శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి, ఫ్లయింగ్‌మాబూ, మన్సూర్, కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపనే వైఎస్ జగన్ ధ్యేయం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ బెస్త రమణ

ఉరవకొండ: సమ సమాజ స్థాపనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ బెస్త రమణ అన్నారు. ఆదివారం వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని విలేకరులతో మాట్లాడారు. ఎంపీపీ నరసింహులు, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మహిళా నేత జీకే సుబ్బలక్ష్మి, ఉప సర్పంచ్ వన్నప్ప, మాజీ జెడ్పీటీసీ తిప్పయ్య, ఆసీఫ్ పాల్గొన్నారు. బెస్త రమణ మాట్లాడుతూ సత్యం, సమన్యాయం, ధర్మంల సమ్మేళనమే వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో అన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నికల మేనిఫెస్టోలు విడుదల చేసినా, వాటిలో 30 శాతం కూడా నెరవేర్చలేదన్నారు. మేనిఫెస్టో అంటే చిత్తు కాగితంతో సమానంగా భావించారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పవిత్ర ఖురాన్, బైబిల్, భగవద్గీతలుగా మేనిఫెస్టోను భావించి వాటిని అమలు చేసే గొప్ప నేత అన్నారు. 2014లో చంద్రబాబు మేనిఫెస్టో ద్వారా 600 హామీలు ఇచ్చి ఒక్కటి నేరవేర్చలేదన్నారు. రైతు, డ్వాక్రా రుణ మాఫీలు చెప్పి చేయకుండా మోసగించారన్నారు. ప్రస్తుత ఎన్నికల సందర్భంగా సూపర్ సిక్స్ అంటూ మోసగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్రం శ్రీలంకల మారుతుందని చెప్పిన చంద్రబాబు, ఆయన ప్రకటించిన సూపర్‌సిక్స్ హామీలతో సింగపూర్‌గా మారుతుందా? అని ప్రశ్నించారు.

పాతపేటలో భువనేశ్వరి విస్తృత ప్రచారం



పాతపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి సతీమణి భువనేశ్వరి

ఉరవకొండ: స్థానిక పాతపేట, కురుబ వీధిలో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి తరఫున ఆయన సతీమణి భువనేశ్వరి ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు వేమన్న, పచ్చిరవి, ఎంపీటీసీ కురుబ లక్ష్మిదేవి, కురుబ ప్రకాష్, చిన్నభీమా, మహానంది, మోహన్, వడ్డే అంజనేయులు ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి భువనేశ్వరికి స్వాగతం పలికారు. తొలిత పాతపేట ఆంజనేయస్వామి ఆలయంలో ఆమె పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, ఓబుళమ్మ, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మూలగిరిపల్లి ఓబన్న, అంగదాల ఆంజి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించండి



3వ వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న యువనేత ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు వై.విశ్వేశ్వరరెడ్డిని గెలిపించుకుంటేనే అన్ని విధాలా అండగా ఉంటారని, నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని యువనేత వై.ప్రణయ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని 1, 3 వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఆయా వార్డు నాయకులు పామిడి జాకీర్, జీఎంఎస్ షాకీర్, జెండా జిలాన్, చిన్నా, రాయల్‌మల్లి, బలరాం తదితరులు ఘన స్వాగతం పలికారు. ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ గెలిచిన తరువాత ఎక్కడుంటారో తెలియని నాయకుడికి కంటే ఏ కష్టమొచ్చినా ఆదుకునే విశ్వేశ్వరరెడ్డికి ఓటేయాలని కోరారు. జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, పామిడి సలీం, వడ్లసలీం, ఆసీఫ్, తేజ, యువజన విభాగం కన్వీనర్ సింగాడి ధన, తేజ, అన్వర్, వన్నూర్‌సాబ్, వార్డు సభ్యులు శర్మాస్, ఓబుళమ్మ, శిలార్ శర్మాస్ పాల్గొన్నారు.

నేడు విజయ సంకల్పయాత్ర

విడపనకల్లు: పాల్తూరులో సోమవారం ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయ సంకల్పయాత్ర ఉంటుందని మండల పార్టీ కన్వీనర్ బసన్న, జేసీఎస్ కన్వీనర్ భరత్ రెడ్డి, ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు ఆదివారం తెలిపారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరిక



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర రెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరుతున్న నాయకులు

కూడేరు: అనంతపురంలో టీడీపీ యువ నాయకుడు బోయ లవకుమార్, మరికొందరు ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేరారు. పార్టీ విజయానికి కృషి చేయాలని విశ్వేశ్వర రెడ్డి వారికి సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు శివ, వేణు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

ఉరవకొండ: యువ నేత ప్రణయ్‌రెడ్డి సమక్షంలో పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. అంబేడ్కర్ నగర్‌కు చెందిన మీనుగ నాగరాజు, పదో వార్డు ఎస్సీ కాలనీకు చెందిన సాకే శంకర్, హమాలీ కాలనీ నుంచి అంజి, దూదేకుల కుళ్లాయప్పను పార్టీ కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, విక్కీ, గంగాధర్, యన్నప్ప, శంకరయ్య, వెంకటేష్, రాజు, లాలుస్వామి, మోహన్, వరప్రసాద్, ధనరాజ్, రామచంద్ర, రాజు పాల్గొన్నారు.

'పోస్టల్ బ్యాలెట్'ను సద్వినియోగం చేసుకోండి



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై తహసీల్దార్, ఎంపీడీఓలకు అవగాహన కల్పిస్తున్న జేసీ కేతన్‌గార్గ్

ఉరవకొండ: ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ తెలిపారు. ఆదివారం ఉరవకొండ ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జేసీ పరిశీలించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఫారం–12 ను మే 1 లోపు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల నమోదు అధికారి శిరీష, తహసీల్దార్ శ్రీనివాసులు, రత్నరాధిక పాల్గొన్నారు. అంతకుముందు జాయింట్ కలెక్టర్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు – వాటిని ఎలా వినియోగించాలి అనే అంశంపై నియోజకవర్గంలోని తహసీల్దార్లకు అవగాహన కల్పించారు.